# నిరూపించని నిజం

"నాన్నా! నేను చచ్చిపోతున్నాను నాన్నా! - విషం - విషం పెట్టారునాన్నా! నా - నాకు కాఫీ లో విషం - విషం కలిపి - ఇచ్చారునాన్నా! నా - నా - న్నా! పోతున్నాను. పో - పో - తూన్నాను నాన్నా!"

వివర్ణమై - నోటినించి నల్లటిద్రవపదార్థం వెలువడుతూవుండగా - మాట్లాడ లేక - మాట్లాడ లేక - దీనాతిదీనంగా తో చే ముఖంతో మంజుల లీలగా ఎదుట నిలువగా గాఢనిద్రలోనించి ఉలిక్కిపడి లేచాడు మాధవరావు. కలలోని మంజులరూపం - మాటలు - స్మృతినించి దూరం కాక పోవడంమూలంగా గుండెలు - అంతటి గాంభీర్యాని గుండెలూ జలదరించేయి నిద్ర కండ్లతోనే గోడగడియారాన్ని చూచాడు. తనకలలోగాంచిన ఘటన యథార్థమే అంటూన్నట్లుగా టంగు - టంగున అయిదు గంటలు కొట్టింది గడియారం. ఆ అయిదు గంటలూ అయిదు సమ్మెట పెట్టులుగా గుండెల్ని తాకి నిలువునా వడవడ వణికించినై! - ఆక్షణికంలోనే ప్రపంచంలోని దుఃఖితుల దుఃఖాన్ని ఏకగొంతుతో ఎలి పెట్టినట్టు మ్యునిసిపల్ సైరన్ పెనుమ్రోతతో కూతకూసి విరమించింది.

రెండుమూడునిముసాలు అలానే మంచం మీద కూర్చుండి కండ్లు మూసుకున్నాడు మాధవరావు. - కలలను, అందులో పగటి కలలను విశ్వసించేవాళ్లు ఈ ఇరవయ్యోశతాబ్దిలో నూటకీ కోటికీ ఒక్కరైనా వుండడం కష్టమే. అలాంటప్పుడు పెద్దగా ఇంగ్లీషు చదువులు చదివి - పూర్వాచారాలను నమ్మకాలనూ ఏనాడో పరిత్యజించి - నవనాగరీకతాజీవితవిధానంలో కొకలుతీరిన మాధవరావువంటివారు కలలో చూచినదాన్ని నిజంగా భావించడమంటే నమ్మశక్యం కానివిషయమే. అయినా మాధవరావు ఆ క్షణాలలోమాత్రం - తనలో తాను లేడని చెప్పక తప్పదు. తన ముద్దుబిడ్డ మంజుల విషప్రయోగంతో ప్రాణాలను ఆక్షణంలో కోలుపోతూన్నట్టే బాధపడి పోయాడు. సాయంకాలం ఎండపడమట కిటికీలనించి తన కాళ్ళముందుకు పాడుచుకుంటూ వుండగా స్థంభీభూతుడై అటేమాస్తూ వుండిపోయాడు చాలా సేపు. హృదయంలో చెప్పరానంత వేదన బయలు దేరింది.

సుమారు పావుగంట అలా నిశ్శబ్దంగా-నీరవంగా గడచిపోయినతరువాత వానిచెదరిన హృదయం కుదుటబడింది. లేచి ఒళ్లు విరచుకున్నాడు. ఈ కొద్ది సమయంలోనూ తనలో ఏర్పడిన ఈ దుర్బలతను తలచుకొని ఆశ్చర్యపోయి—"ఎంత విచిత్రం! కలతో ఇంతటి కల్లోలమైపోయిందే హృదయం! అలాంటివాడనే ఇంత భయపడిపోతే-

మూర్ఖులైనవాళ్ళు ఏమైపోయేవారో?" అనుకుంటూ స్నానంచేసేందుకు పంపుదగ్గరకు పోయాడు తుండుగుడ్డ భుజాన వేసుకుంటూను.

## జగం

కలకల్ల! తాను మహావిజ్ఞాని. కనుక ఇలాంటి వాటిగురించి ఆలోచించడం ఎంతో అజ్ఞానం-అనుకుంటూ దాన్ని మరచిపోయేందుకు ఎంతగానో ప్రయత్నించసాగాడు. కాని తాను మరచిపోదామనుకుంటూండగానే—"నాన్నా! నేను చచ్చిపోతూన్నాను నాన్నా! విషం-విషం పెట్టారు నాన్నా!" అని దీనంగా-విలవిలలాడుతో మంజుల పలుకుతున్నట్టు లీలగా వినిపించేది. అంతతో గభీరమైన వాని మనస్సు విశీర్ణమైపోయేది. వణకిపోయేవాడు. స్నానం పూర్తయ్యింది బట్టలు వేసుకున్నాడు. గబగబా బయటకుపోతే-పదిమందిలో కలసి వుంటే మనస్సు ఈ భ్రాంతినించి-దుర్బలత్వం నించి తేరుకుంటుందనుకుని బయటకు బయలుదేరాడు. నడుస్తున్నాడు దారివంట మనస్సులోనించి ఈ తలపులను దూరం చేసుకు నేందుకు-దృఢత్వాన్ని పొందేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోన్నాడు. పార్కులోని స్పీకర్లుసైతం వానిపై బద్ధవైరమూనినట్టు దుఃఖగీతాన్ని ఆలాపిస్తోన్నాయి ఆనందాన్ని వాంఛించే ప్రజకు దుఃఖగీతాలతో గుండెల్ని తూట్లు పడజేసే రేడియో వాళ్ళపై ఎంతగానో ఆగ్రహం కలిగింది వానికి తొందర తొందరగా వాటిశబ్దం వినిపించనంత దూరంగా వెళ్ళిపోదామని అడుగులు వేశాడు. ఆ రోడ్డు మలుపుతిరిగాడు. రెండడుగులు ముందుకు వేశాడు. కొస్త ప్రశాంతంగా వుంది ఆ సందు. అయినా కలతచెందిపోతోన్న ఆ మనస్సుకు ఆ ప్రశాంతత మరింత ఆవేదనాకరమైపోయింది.

"నాన్నా! విషం-కాఫీలో విషం-విషం కలిపారు నాన్నా!" అవే ముక్కలు గుండె లోతుల్లో సుళ్ళు తిరిగాయి. ఎప్పుడూ ప్రశాంతతతో - చిరునవ్వుల్ని చిందించే మాధవరావు వదనపద్మం ఆ సంధ్యారుణ కిరణ కాంతుల్లోవాడి-వన్నెల దొరగి ముకుళించుకు పోసాగింది. అడుగులు సైతం తడబడ్డాయ్. తూలిగాలిలో తేలిపోతున్నట్టు తోచింది చేతికఱ్ఱ వూతంతో రెండు అడుగులు వేసి ఎదుటకు చూచాడు. తూముదగ్గర అయిదారుగురు కాలేజీ స్టూడెంట్స్ సైకిళ్ళతో ఊర్ధ్వాభిముఖులై నిలచి వారిలో వారు ఏమేమో అనుకొంటూన్నారు. పదిగజాల దూరంలో ఓ ఇంటి గుమ్మంలో ఇద్దరు యువతులు నిలచి వారిని చూస్తో కిలకిలాడుతోన్నారు. బాధతో - ఆ వేదనతో అల్లాడిపోయే మాధవరావు స్వాంతానికి వారి ఆకృత్రిమ దరహాసం చల్లదనానికి మారు కారుశిఖల్ని రగుల్కొలిపింది. - "తాము సంసారులై - పైగా అగ్రకులస్థులై - సిగ్గు ఎగ్గులు లేకుండా సంధ్యాపడ్డం తడవుగా పలకు వీధిని నిలచే వెలయాండ్రలా గుమ్మంలో నిలచి - ఆ విద్యార్థుల యౌవ్వనహృదయాల్లో వలపుటాశల ఎరలుజూపె - ఆకర్షించి ఉన్మత్తుల జేసి తామే మహాప్రజ్ఞావంతులమని కిలకిలలాడే ఆ సోదరీద్వయాన్ని చూడ్డం - చూచి సహించడం ఆ వీధిని నివసించే మిగిలిన సంసారులకు కీర్తిప్రదమా? అలాంటివారికి తగిన బుద్ధిచెప్పడం మిగిలినవారి కర్తవ్యం

"కాదా?..." అనే ప్రశ్నలు తోచాయి వానికి.


ఎంత అహంభావం! వీధిని పెద్దా-చిన్నా పోతూన్నారనైనా తలపే లేదే వారికి! ప్రపంచం మొత్తంలో తామే ఘనులమని - మిగిలినవారంతా పరివారజమ్ములని తలపు కాబోలు. లేకుంటే వీధిలో పడి ఆ ఇకఇకలు-పకపకలు ఏమిటి?...ఈ తలపులతో వానిలో తిరిగి కొంత జవసత్వాలు ఏర్పడ్డవి. ఆ సందుమలుపు తిరిగి మరో రోడ్డు ఎక్కాడు. కొంతదూరం నడిచాడు. - "నాన్నా! విషం-విషం పెట్టారు నాన్నా!". ఉలిక్కిపడ్డాడు మాధవరావు. "కలలు-కలలు కల్లలే కావచ్చు. కాని నిముస నిముసమూ తన హృదయంలో ఈ పలుకులు ములుకులుగా నాటుతో విచలితుణ్ణి గావించడం ఏమిటి? సంవత్సరం నించి ఎప్పుడూ జ్ఞాపకమైనా రాని తన మంజుల అంతిమ విలాపంలా ఈ పలుకులు తన వీనులనించి గుండెలలోకి చొచ్చుకుపోవడం - తన హృదయ దౌర్బల్యమా? లేక జరిగిన యధార్థఘటనకు నిదర్శనమా? ఎక్కడ తమవారు? ఎంతదూరం వారివారు? ఇన్ని వందలమైళ్ళదూరంలో ఏదో సంఘటన జరిగితే దాని ఛాయలు లీలగానైనా తోచడమంటే - ఈనాడు - అంటే విజ్ఞానంలో ఇంత పురోగమించిన ఈనాడు ఎంత పూర్వాచారపరాయణులే అయినా - పూర్వశాస్త్ర నమ్మకస్థులే అయినా - దీన్ని నిజమని నమ్మగలరా? - అజ్ఞానంలో పడివుండే ఆ అనాగరిక కాలంలో ఇలాంటివాటిని విశ్వసిస్తే విశ్వసించి వుండవచ్చు. కాని ఈనాడు మాత్రం వీటిని విశ్వసించడం వెఱ్ఱితనమే. గాఢనిద్రలో నరాల బలహీనతవల్ల ఇలాంటిభావం తనలో ప్రవేశించి - తన ఆధిపత్యాన్ని గుండెల మీద నెలకొల్పుకుని - ఇంతగా కలవరం కలిగిస్తోంది. కనుక ఈ భావాన్ని తక్షణం తనలోనించి తొలగించుకోవడం అవసరం" అనుకుంటూనే - ముందుకు సాగడంమాని - ఎడమచేతివైపు సందులోకి తిరిగాడు.

ఇంటికి తొందరగా చేరాలనే మాధవరావు తలపు అడుగులు వేగంగా వేస్తోన్నాననుకుంటూన్నాడు. కాని నిముసానికో అడుగుపడటం ప్రారంభించింది గుండెలమీద పెద్దకొండ వున్నంతబరువుగా కృంగిపోతోన్నాడు. నరనరాలలోనూ పోట్లు బయలుదేరాయి. ఒంట్లోని నెత్తురు ఉవ్వెత్తుగా ప్రవహించి ఒక్కసారిగా నిలచిపోయినట్లు ఒళ్ళంతా మొద్దుబారింది. తలపోటు ప్రారంభించింది. నిట్టూర్పు వెలువడింది.

ఎలాగో కష్టపడి ఆ సందు మొగకు జేరి ముఖ్యమార్గాన్ని పాదముంచాడు. తగిలిన దెబ్బపైనే తగులుతుందన్నట్లుగా వికలత్వమందినవాని మతిని పార్కులోని స్పీకర్లు మరింతగా వేదనపరిచాయి. ప్రపంచంలో ఆనందమే కరువైనట్లు సారంగిమీద దుఃఖాన్ని మనసార పలికిస్తూన్నాడో హిందూస్థానీ సంగీత విద్వాంసుడు. ఆరాగ ప్రసారం ప్రకృతినే విలపింపజేస్తోన్నంత వెఱ్ఱిగా పైపైకి ప్రాకిపోతోంటే సహించడమే దుర్భరమైపోయింది.

ఎంతగానో పగలంతా అలసి - కష్టాలను - శ్రమను ఏ కొంతకాలమో మరచి కాలక్షేపంచేసేందుకు ఏర్పడిన ఈ విశ్రాంతి స్థానాలలో ఏడుపుతో వెఱ్ఱి ఎత్తించే పురపాలక సంఘాల మనోప్రవృత్తి ఎవరు అర్థం చేసుకోగలరు? సంగీతంలో ఎంతటి పారవశ్యకతశక్తి నిండి నిబిడీకృతమైవుందో -అంతగానే ఏడిపించేశక్తి వుంది అలాంటి సమయంలో ఉచితానుచితాలను గుర్తించక దాన్ని ఉపయోగించే ప్రబుద్ధుల మూలంగా ఎన్ని హృదయాలు నొచ్చుకుంటూ - తమ అసమర్థతకు లోలోన బాధపడుతో ఆ స్థానాలనించి లేచిపోతూ వుంటవో పర్తించగలమా? - అసహ్యతతో మాధవరావు ఉద్విగ్నుడైపోయాడు. వింత వింత మార్పులు ఆ విద్యుద్దీపాల కాంతుల్లో వాని ముఖాన తోచాయి. అకస్మాత్తుగా ఆ సమయంలో వానిని బాగా ఎరిగిన వ్యక్తి చూస్తే తెల్లపోయి - 'అతడు ఇతడేనా?' అనే అనుమానానికి రావడంలో ఆశ్చర్యమేమీ వుండదు కూడాను.

కల - ఒక్క కల మూలంగా ఎంతో గాంభీర్యుడూ - ఉన్నత విద్యావంతుడూ-



ధనికుడూ - సంఘంలో పెద్ద పలుకుబడిగల వ్యక్తి ఇంతగా - మూడుగంటల కాలంలో ఇంతగా మారిపోయి అమాయకునిలా అల్లాడి పోవడం చూస్తే అనేకమందికి అసహజంగా అనిపిస్తుంది. కాని మానసిక శాస్త్రవేత్తలు మాత్రం ఇది సహజమేనని అంగీకరిస్తారు. ఎంతగానో ప్రేమించే బిడ్డ విషప్రయోగంతో మరణిస్తూన్నట్టు భ్రాంతిగానే ఆ హృదయంలో ఒక భావం ప్రవేశించడంతో - ఒకవిధమైన దుర్బలత వానిలో అంకురించి తన ప్రభావాన్ని వానిపై కొంతసేపైనా ప్రదర్శిస్తుందనేది వారి దృష్టిలో యథార్థం. అయినా దానిని మనం అంగీకరించేందుకు మాత్రం ఎప్పుడూ సన్నద్ధులం కాము. కారణం? మనం నాగరీక సమాజంలో - ఆంగ్లభాషా విజ్ఞానంలోని నిర్మాణం కావడమే. మన దృష్టిలో ఇవన్నీ మూర్ఖ నిర్ణయాలూ - పద్ధతులూను!!

మెల్లగా ఇంటికి చేరుకున్నాడు మాధవరావు. కొంచెంసేపు విశ్రాంతి తీసుకుంటే మనస్సు స్థిమితపడుతుందనే భావంతో పడుకున్నాడు వాలుకుర్చీలో. తేజోవంతంగా విద్యుద్దీపం వెలుగొంది పోతోంది. గుండెలపై చేతులు చేర్చుకొని గోడపైకి దృష్టి సారించాడు. చిరునవ్వులతో-విశాలమైన నేత్రాలతో తండ్రి చూపుల్లో చూపు కలిపినట్టు మంజుల చిత్రపటం గోడనువుంది.

అప్పటికి వానిలో కొంత శాంతి ఏర్పడి ముఖంలో కాంతి వెలిగింది. ప్రక్క దొడ్డిలో అప్పుడప్పుడే విప్పారిన మల్లెల సుగంధం కిటికీలనించి లోనకు ప్రవేశించి గదిని నింపి మాధవరావు మదికి పరవశత్వం కలిగించింది. ఆ మధురత్వంలో మంజులను గురించి ఆలోచించాడు ఆ కన్నతండ్రి.

మంజుల మాధవరావు పెద్దకుమార్తె. ఆమె ఎంతో లావణ్యవతి సౌందర్యవతిని. ఉన్నత విద్యాభ్యాసంలో ప్రథమురాలుగా పరిగణింపబడ్డా ఏమాత్రం అహంభావం లేక అందరిచేతా ఉత్తమురా లనిపించుకున్నది. ఆ అమ్మాయి పలుకులు తేనెల సోనలే! ఆ గులాబీ పెదిమల నెప్పుడూ మధుర మంద హాసరోచులే! ఆ కన్నులు సంతోషం తొణికిస్తూ, ఎంతో అమాయకత్వాన్ని ఒలికేవి.

కుమార్తెకు తగిన వరుని జూచి, వివాహం అత్యంత వైభవంగా చేయాలనే తలపు కలిగింది తండ్రికి. ఆప్రయత్నంలో అనేకమంది వరుల్ని చూచాడు. కాని అందులో ఒక్కరూ తన మంజులకు తగినవారుగా కనిపించలేదు. అయినా ప్రయత్నం విరమించలేదు. దూరమే అయినా అనుకూల వరుని అన్వేషించడమే మంచిదని వాని భావం. ఆ భావంతో దూరమైన ఓ సంబంధం నిశ్చయించుకో దలిచాడు. బంధువులలో కొందరు ఆ వరుని నడవడిగురించి కొంత వ్యతిరేకభావం వ్యక్తపరిచినా అంత పట్టించుకోలేదు అతడు.—మంచి సంబంధాలు దొరుకుతుంటే మధ్య పడగొట్టి పాడుచేసే వారు వుంటారనే అతని వుద్దేశ్యం. కనుక ఏమాత్రం ఆలస్యం చేయకుండానే కుమార్తె పెండ్లి చేసివేశాడు. అల్లుడు డాక్టర్ పరీక్షా ప్యాసయి క్రొత్తగా ప్రాక్టీసు ప్రారంభించాడు. అలాంటప్పుడు తనకు ఇంక కావలసింది ఏముంటుంది?

పెండ్లి అయిన కొన్నాళ్ళకు అల్లుని గురించి కొన్ని విషయాలు తెలిసేయి. అయినా వాటిని అంత లక్ష్యపెట్టలేదు మాధవరావు. సుశీల గనుక మంజుల మగని ప్రవర్తనను గురించి ఒక్క వాక్యమైనా తండ్రికి తెలియజేసేది కాదు. పెండ్లిఅయిన అయిదవ మాసంలోనే తన యింటిలోకే ఓ క్రిష్టియన్ యువతిని తీసుకువచ్చి పెట్టాడు మగడు. అయినా బాధపడలేదు మంజుల. భర్త ఆనందమే తన సౌభాగ్యంగాభావించి తన పడకలో ఆమెకూ సగభాగం యిచ్చి తోడబుట్టినదానిలా ఆదరించింది.

ఆమెలోని ఈ సద్గుణం ఆ మగనికి ఆయన వలపుగత్తె అయిన ఆ క్రైస్తవ యువతికీ తెలివితక్కువగా అనిపించింది. వారి దృష్టిలో మహాతేలికగా కూడా అయిపోయింది. ఇంతవరకూ రాకుండానే తన అధికారాన్ని తానుముందే నిలబెట్టుకుని వుంటే ఏమయ్యేదో కాని ఇందుమూలంగా మాత్రం మంజుల ఆ చుట్టు ప్రక్కల వారికి - పెండ్లియాడినభర్తకే చెప్పలేనంత లోకువ అవడమే కాక తిరస్కారం కూడా పొందేస్థితికి వచ్చింది. అయినా ఒక్కనాడూ ఎవరినీ నిందించడం కనీసం కష్టపెట్టుకోవడమైనా జరుగలేదు. అతి మంచితనమూ అనర్థకమే అవుతుందనుకోకపోవడం వల్ల డాక్టరు బాబు కొంచెమైనా ఉచితానుచితాలు గుర్తించకుండానే ఆమె చేత తన క్రైస్తవప్రియురాలికి సేవ కూడా చేయించడం ప్రారంభించాడు. అక్కడికీ మంజుల తన అయిష్టాన్ని చూపడం కాని-తన వారికి ఉత్తరాలద్వారానైనా తెలపడం కాని జరుగలేదు.

కుమార్తె సహజగుణాన్ని తెలిసినవాడు కావడంచేత మాధవరావు స్వయంగా తన బంధుమిత్రులకు జాబులు వ్రాసి వారిమూలంగా మంజుల సంసారజీవితంలోని కష్టనిష్ఠురాలను తెలుసుకుంటూ వచ్చాడు. అయిన వాళ్లంతా మంజులలోని ఈ అతిమంచికి ఆగ్రహపరవశులై ఆమెకు తగువిధంగా బోధించి ఇలాంటి అవమాన జీవనాన్నించి కాపాడవలసిందని తండ్రికి వ్రాసేవారు. ఎవరినించి వార్తలు తెప్పించుకున్నా వారంతా ఇవే విషయాలు వ్రాయడంవల్ల నమ్మక తప్పిందిగాదు మాధవరావుకి. ఇప్పుడిప్పుడు వానిలో తాను తొందరపడి ఈ సంబంధంచేసి మంజుల బ్రతుకును ఈ స్థితికి తెచ్చానేమో!' అనే భావం పొటమరించ సాగింది.

తాను కన్నతండ్రి కనుకనే తన మనస్సుకు విరుద్ధంగా పోక కట్టబెట్టినవానినే దేవతగా భావించి పూజించి సేవిస్తోంది మంజుల. ఆమె తన ధర్మాన్ని తాను అక్షరాల పాటిస్తోంది. మరి తాను తనకర్తవ్యాన్ని ధర్మానుసారంగా నిర్వహించాడా? బంధువులు కొందరు వానిగురించి చెప్పినప్పుడు-వాళ్ళు స్వార్థంతో ఈ సంబంధాన్ని చెడగొట్టదలుస్తున్నారనుకొని తొందరపడి పెండ్లికార్యం పూర్తిచేశాడు. పెండ్లిచేయడమైతే చేశాడు. కాని కుమార్తె అస్తిత్వానికి తగిలిన ఈ అఘాతాన్ని ఏవిధంగా మాన్పడం?...ఎంతగానో ఆలోచించాడు. కుమార్తెకు జాబు వ్రాస్తూ-తనకు తెలియవచ్చిన సమాచారమంతా ఉదహరించి ఆపైన -

"...ఇదే కనుక నిజమైతే మంజూ! నేను స్వయంగా నీగొంతుకు వురిత్రాడే తగిలించాననుకోవాలి. మన వంశకీర్తికి ఎప్పుడూలేని కళంకం ఈనాటికి కోరి కొని తెచ్చుకున్నట్లే భావించాలి. చేతులు కాలిపోయినై. ఆకులకు వెతికినా నిష్ప్రయోజనమే. అయినా మంజూ! ఈ అఘాతాన్ని జీవితాంతం భరిస్తే - పదిమందినోళ్ళలోనూ మనలగురించిన చర్చలను వింటూ సహించే

ఒకరు: ప్రపంచంలో నీరున్న ప్రదేశం అంతా భూమిగను, భూమిఉన్న ప్రదేశం అంతా నీరుగాను మారితే ఏం అవుతుంది?

ఇంకొకరు: మనమంతా చేపలు అవుతాం! మన నాయకులంతా తిమింగిలాలు అవుతారు.

—కాజ వెంకట శ్రీనివాసరావు,
విజయవాడ.

కన్నా - నీవు కష్టపెట్టుకోకు. యథార్థానికి - నీవు తత్క్షణం వచ్చివేసి ఇక్కడనే జీవించడం ఎంతో వుత్తమమైన పని. - ఇప్పుడు నీతండ్రి గుండెలమధ్య రగిలే అనుతాపాగ్నిని ఎవ్వరూ గుర్తించలేరు. కాని తల్లీ! చేసినదానికి కొంత పరిష్కారంగా జీవితాంతం నిన్ను గౌరవనీయంగా పెంచాలని ఈ తండ్రి ఎంత దురపిల్లుతూన్నాడో కొంచెం ఆలోచించి నీ నిర్ణయాన్ని తెలియజేయి..." అని తనలోని బాధలనూ - కోరికలనూ వెల్లడించాడు.

తండ్రి ఈజాబుకు జవాబు వ్రాసింది మంజుల. అందులో దీర్ఘంగా పేజీలు పేజీలు నింపి పంపలేదు. తమ క్షేమాలు మొదలైనవి రాస్తూ ఆఖరున -

"నాన్నగారూ! మీ హృదయాన్ని నేనే అర్థం చేసుకోలేకుంటే ఇక ప్రపంచంలో ఆశక్తి ఎవకీ వుండనే వుండదు. మీరు విన్న విషయాలలో నిజం లేకపోలేదు. అయినా కర్తవ్యపాలన నాకాపురం గురించి నాకు తెలిసినంతగా లోకులకు ఎలా తెలుస్తుంది? పెద్దలు మీరు. మీకు చెప్పవలసినదాన్ని కాను. అయినా ఈ విషయంలో మీ నిర్ణయం ఇప్పుడూ తొందరతో కూడుకున్నదే అయ్యింది. మీరు సూచించినట్లు చేతులు కాలినై! ఆకులు పట్టుకున్నా ఫలితం? మనవంశ గౌరవమంటారు! మగని విడచి పుట్టింటిలో పడివుంటే అది వంశానికి గౌరవమేనా? ఎంతగా నేను ఇంగ్లీషు చదువు చదివినా - మన వంశీయులపవిత్ర రక్తం నాలో ప్రవహిస్తోనే వున్న కారణానవారి ఆచారాలు - ధర్మాలు నన్ను విడిచి పోలేదు. అందుచేతనే నా మనస్సు నవీనాచారాల మీద - ఆదర్శాలమీదకు పరుగు పెట్టడం లేదు. కనుకనే నేను పూర్వపు భారత రమణుల్లానే జీవితాన్ని నవ్వుతోనే గడుపదలిచాను. మీరుమాత్రం హృదయాన్ని క్షోభపెట్టుకోకండి. అమ్మగారికి నమస్కారాలు. చెల్లెంద్రకూ - తమ్ముళ్ళకూ దీవెనలు..." అంటూ వ్రాసి ముగించింది.

ఆనాటినించీ తిరిగి మాధవరావు ఎప్పుడూ ఈ విషయాలను పునరుచ్చరణ చేయడం కాని, కుమార్తెను చూచేందుకు పోవడం గాని చేయలేదు.

ఆలోచిస్తూ - ఆలోచిస్తూ మగతగా కన్నులు మూశాడు అతడు. గోడగడియారం టక్కు - టిక్కు' మంటూ తన విధాయకాన్ని విరామమంటూ లేకుండా గడుపుకుంటూ పోతోంది. టంగ్ న అరగంట కొట్టింది.

"నాన్నగారూ!"

మగత విడిపోయింది. తృళ్ళిపడ్డాడు.

"నాన్నగారూ! భోజనానికి రమ్మంటోంది అమ్మ!" అని లోనకువచ్చి చెప్పింది విమల. పిలుపు విని కలతపడిన తన నిర్బలత్వానికి తనలో తానుగానే నవ్వుకున్నాడు మాధవరావు. అనురాగంతో చిన్నకుమార్తెను దగ్గరకు తీసుకుని ముద్దుపెట్టుకుని - "వస్తూన్నాను పద! వడ్డించమని చెప్పు అమ్మతో!" అన్నాడు.


# కడుపులోని అస్వస్థతతో మీ నిత్య ఆనందమును చెడగొట్టుకొనవద్దు!



అజీర్ణము, గుండెమంట, లేక పైత్యమువల్ల బాధపడుతుంటే, తళతళ మెరయుచు పొంగు ఈనోస్ ఫ్రూట్ సాల్ట్ ఒక గ్లాసు మీరు పుచ్చుకోండి. దానికిగల అమ్ల వ్యతిరేక గుణము కడుపులోని "భారపు అనుభవమును" త్వరగా తగ్గించి మీరు ఉత్సాహంగా, సంతోషంగా ఉండుటలో సహకరించును. ఈనోస్ కాలేయమును మందముగా ఉండకుండునట్లుచేసి మీ మలాశయమును క్రమ స్థితిలో నుంచును. ఈనోస్ సేవించి జీవిత ఆనందమును అనుభవించుడు.

## ఈనోస్ 'ఫ్రూట్ సాల్ట్'

*మిమ్ములను ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంచును*

తాజా గుణము చిరకాలముండుటకుగాను సీసాలలో అమ్మబడును.

"ఈనో" మరియు "ఫ్రూట్ సాల్ట్" అను మాటలు రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కులు




ENO. 8163

# ★ నిరూపించలేని నిజం ★

“ఊఁహూఁ! మిమ్మల్ని దగ్గరవుండి తీసుకుని రమ్మంది అమ్మ! - లేవండి నాన్నగారూ!” అంటూ గారంగా చేయిపట్టుకు లాగింది. ఆ పసిదాని మాటలూ - గారమూ- ముఖంలో దోబూచులాడే అమాయకత్వమూ చూస్తూ చూస్తూ మాధవరావు పరవశుడైపోయాడు. భారమైన మనస్సు తేలిక పడినట్టయ్యింది. వాలు కుర్చీనించి లేచాడు. గది విడచి పోదామనుకొంటూ వుండగానే బలంగా తనవైపు ఆకర్షించుకున్నట్టు వాని దృష్టులు గోడపైని మంజుల చిత్ర పటం వైపుగా మరలినై. నిలబడి అలాగే రెండు క్షణాలు చూచాడు. చిరునవ్వుల చిందించే మంజుల ప్రతి రూపంలా తోచలేదు. - గుండె ఝల్లుమనిపోయింది. తన కన్నులు సైతం మనస్సులానే తమ శక్తిని గోలుపోయినట్టు భావించాడు. చరచర ఆ గదిని విడిచి వడ్డన శాలలోకి దారితీశాడు చిన్నకూతురు విమలతో.

*　　　*　　　*

భోజనంముందు కూర్చున్నా నవ్వుతో - మాటలతో భోజనం ముగించేవాడు మాధవరావు. అలాంటివాడు ముద నోట్లో పెట్టుకోవడమే నిముసం పట్టుతో వుంది. ఉత్సాహాన్ని తెచ్చుకుందామని ప్రయత్నిస్తూన్నాడు. కాని అసమర్థుడై తన ఈవ్యాకులపాటును భార్య గుర్తించకుండేందుకు తల వంచుకొని బలవంతంగా నమిలి మింగుతూన్నాడు.

“ఏమ్మండీ! ఈపూట ఇంత దిగులుగా కనిపిస్తూన్నా రెందుకని?”- ఏ విషయాన్ని తన భార్యా దృష్టిలో పడకుండా దాచేందుకు పూనుకొన్నాడో ఆ విషయమూ వెల్లడి అయిపోయినట్టు భార్య భాగ్యవతి ప్రశ్నతో నిర్ధారణమైపోయింది. మంచినీళ్ల గ్లాసులోని నీళ్ళనన్నీ త్రాగి గ్లాసు క్రిందపెట్టుతో—

“ఏమోకాని భోజనం సహించడంలేదు.” అని భార్య ముఖంలోకి చూచి నిర్ఘాంతపోయాడు. ఇంతసేపటివరకూ తనలోని వేదన వెల్లడి అవుతుందేమోనని భార్యమొగం చూడలేదు. ఇప్పుడిలా ఆకస్మికంగా చూచి ఆమె ముఖమూ కళావిహీనంగా కనిపించడంవల్ల మరింత తెల్లబోయాడు.

భర్తను చూస్తూ - వాని వెలతెలబాటును గుర్తించి - “ఎందుచేతనోకాని సాయంకాలంనించి ఒకేవిధంగా మంజుల జ్ఞాపకానికి వస్తుందండీ! గుండెల్లో దడగా కూడా వుంది. తక్షణంపోయి దాన్ని ఒకసారి చూడా లనిపిస్తోంది. రేపు మెయిల్‌కి వెళ్లి రమ్మంటే—”

తలుపులు బాదుతూన్న చప్పుడుతో మాట అంతతో ఆగిపోయింది. మాధవరావు లేవబోయాడు. “ఆఁ! ఆఁ!! అదేమిటి. సగం భోజనంలో - విస్తరిముందునించి లేవకండి. నేనుపోయి చూచివస్తాను వుండండి.” అని గబగబా వీధిగుమ్మందగ్గరకు పోయింది భాగ్యం.

కలిపినముద్ద పిడికిటనుంది. దాన్ని నోట్లో పెట్టుకోవాలనే బుద్ధికూడా పుట్టలేదు మాధవరావులో. పద్మాసనంలో విస్తరి ముందు మహాసమాధి వహించిన మునిలా కూర్చుండి గుమ్మంవైపుగా చూస్తూ వుండిపోయాడు. తలుపు తీసిన చప్పుడు వినిపించింది. మరి కొద్దిక్షణాలలో తలుపులు మూసి గడబెట్టిన చప్పుడయ్యింది. ఎవరు ఎందుకో సంవచ్చారో తెలుసుకోవాలనే ఆత్రంతో అర్ధాంగి ఆగమనాన్ని నిరీక్షిస్తోన్నట్టు ఆ చూపులు తేజస్ఫూరితో వెలుగొందాయి.

అడుగులు తడబడుతూండగా—వణకుతూన్న చేతితో టెలిగ్రామ్‌ఫారాన్ని పట్టుకొని వచ్చే భాగ్యాన్ని చూచి అలా కూర్చుండలేకపోయాడు అతడు. విస్తరి ముందునించి విసురుగా లేచాడు. “ఏమిటి? ఏమిటి? నిజంగా మంజుల మరణించిందా? కల నిజమైందా? మాట్లాడవేం? నిన్నే! మాట్లాడవేమే!”

పాపం! ఎంత చదువు చదివితేనేం? ఎంతటి విజ్ఞానవంతుడైతేనేం? మొత్తానికి అతడూ మానవుడే! బిడ్డలకన్న తండ్రే!! పిడుగుపాటుగా సంభవించే ఇలాంటి సంఘటనల్ని ఓరిమితో భరించి - వెనుకముందులు ఆలోచించే జ్ఞానం అలవడ్డమంటే అంత తేలికా?

భాగ్యం ఏదో చెప్పబోతూంది..అయినా మాటలు తొందరగా బయటకు రావడం లేదు. అలాంటి సమయంలో మగని తొందరపాటుతో ఆ మాటలు కాస్తా గుండెల్లోకే దించుకుపోయాయి. కన్నులలో మాత్రం నీరు తిరిగి విద్యుద్దీప కాంతితో తళుక్కన మెరశాయి. టెలిగ్రామ్‌ఫారం లాక్కుని తొందర తొందరగా—ఆ ఎంగిలి చేతితోనే పట్టుకొని చదివాడు. తల గిర్రున తిరిగినట్టయ్యింది. కొంచెం తూలి—అంతలోనే స్థిమితపడి పడిపోకుండా నిలిచాడు. తనలో తను మాట్లాడుకొంటూన్న వెఱ్ఱివానిలా—

“అవును! ఇందుమూలంగానే [illegible] ఇంత వికలత్వమందింది. సాయంత్రంనించీ మాటమాటకూ మంజుల జ్ఞప్తికి రావడానికీ- గుండెల్లో ఇంత బాధ కలగడానికీ కారణం ఇదే. అవును. ఇదే.”

“అంటే ఏమిటో కొంచెం వివరంగా చెప్పండీ! మంజులకు ఏమైంది? టెలిగ్రామ్‌లో ఏముందీ? తొందరగా చెప్పండీ!” అంది భాగ్యం. తినే తినేతిండిని విడిచి తల్లిదండ్రుల ఈ విచిత్రప్రవర్తన ఏమీ అర్థంగాక-దీనంగా వాళ్లి ముఖాలు చూస్తూ విమల నిలచింది లేచి.

“ఆఁ! ఏమంటున్నావ్. టెలిగ్రామ్‌లో ఏముందనా? మంజులకు చాలా ఎక్కువగా వుందట! తక్షణం బయలుదేరి రమ్మని.”

“మంజులకు చాల ఎక్కువగావుందా? ఏమిటి! చాల ఎక్కువగా వుండటమేమిటండీ! ఏమైంది నా బిడ్డకు! ఏమండీ! ఏమైందో చెప్పరేమండీ!”

“ఏమో! ఏమైందో! నాకుమాత్రం ఎలా తెలుస్తుంది? ఎందుకింత ఖంగారుపడి కళ్ళనీళ్లు పెట్టుకుంటావ్. తొందరగా భోజనం చేసిబటలూ అవీ సర్దు. ఇంతకుముందే— ‘తక్షణంపోయి ఒకసారి దాన్ని చూడాలని వుంది’ అన్నావుకదూ! అలానే ప్రొద్దుట మెయిల్‌లోపోయి దాన్ని చూద్దాం.ముందు కొంచెం ఎంగిలిపడు.” అని కొంచెం ఆగి బెంబేలుపడి తమనే చూస్తూన్న విమలను దగ్గరకుతీసుకుని— “ఎందుకమ్మా! నువ్వు ఏడుస్తావ్. కళ్ళు తుడుచుకో. అక్కయ్యకు ఏం భయంలేదు. అన్నం తిను. అమ్మతో కలసి నువ్వూ అన్నంతిను. రేపు సాయంకాలానికి అందరం అక్కయ్యదగ్గర వుంటాం.” అని తల-వీపునిమిరాడు.

కలమూలంగానే కలగుండుపడిపోయిన మాధవరావులోని ఈ నిశ్చలత్వం దృఢత, వింతగానే తోచాయి. వాని మనస్సు ఈ టెలిగ్రామ్ ద్వారాయథార్థ విషయాన్ని తెలిసిన అనంతరం ఈ పరిణామానికి రావడంలో కలబలవత్తర కారణమేమో ఊహించి నిర్ణయించడానికి మనకు సామర్థ్యం లేదనుకోవడంలో కించ ఏమీ వుంటుందనుకోను. అంతా మానవులమే. అయినా ఒకనిలాగ మరొకరంవుండం. ప్రతి వ్యక్తి రూపంలోనూ ఓ ప్రత్యేకత ఎలావుంటుందో మనస్సూ అలాంటి ప్రత్యేకత తనే కలిగివుండడం కాదనలేని నిజం. కనుకనే మాధవరావు మనస్సూ ఆ సమయంలో పొందిన మార్పు అలాంటి ప్రత్యేకతనే పొందివుండవచ్చు. మరి దానిని మన మనోభావనతో వర్ణించడం ఎలాంటి న్యాయమైన కార్యం?

అసలే సాయంకాలంనించీ మనస్సులో అదోలావుంది భాగ్యవతికి. పైగా ఈ టెలిగ్రామ్! ఇట్టస్థితిలో తిండిపైన ఏం మనస్సు

పుట్టుతుంది? అయినా పాపం! మగని బలవంతంమూలంగా రెండుముద్దలు ఎంగిలిపడి లేచింది. ప్రయాణానికి వలసిన వస్తుసముదాయాన్ని ట్రంకుల్లో సర్దడంలోనే సగం రాత్రిని గడపింది. భగవంతుడు ఆమెకే రెక్కలు పెట్టివుంటే ఆక్షణంలోనే ఆకాశంలోకి ఎగిసిపోయి తన బిడ్డముందు వ్రాలాలన్నంత తీవ్రమైన ఆకాంక్ష పొడమింది మనస్సులో.

విమలను మంచంపై పండుకోబెట్టి తట్టుతూ - ఓదార్పు మాటలతో నిద్రపోయేట్టు చేశాడు మాధవరావు. అభమూ శుభమూ తెలిసికోలేని ఆ అమాయక అలానే కన్నులనీటితో రెప్పలు మూసుకొని కొద్దిసేపట్లోనే నిద్రపోయింది. నిద్రలో వులికి వులికిపడుతూండగా నిశ్చలుడై ఆముఖాన్ని చూస్తూ ఆరాత్రంతా ఓ సజీవ ప్రతిమలా గడిపివేశాడు అతను.

తెలతెలవారుతూండగా జూట్ మిల్లు కూతతో వులికిపడి లేచి నిలిచాడు. అప్పటికి భాగ్యంకూడా ప్రయాణానికి సన్నద్ధమై లోనకువచ్చింది. పండుకొని నిద్రపోతూన్న విమలను లేపి మొగం కడుక్కునేందుకు పెరటిలోనకు కొనిపోయింది. మాధవరావు కూడా కాలకృత్యాలు తీర్చుకునేందుకు వారివెంటనంటాడు మంటలమూలంగా కళ్ళనించి నీళ్ళు కారుతూండగాను.

## 2

మహోగ్రవేగంతో మైళ్ళను మైళ్ళనే మ్రింగుకుంటూ — మహాభారమైన తన హృదయావేదనను, లయబద్ధమైన సంగీతంగా ఆలాపిస్తూ — తనలో కూర్చొని ఎప్పుడు తమ గమ్యస్థానాన్ని చేరుతామా అనే ఆత్రంతో వున్న ప్రయాణీకులపై జాలిగొని తన భారాన్ని మరచి పరుగులు పెట్టుతోవుంది మెయిల్. స్టేషన్ పై స్టేషన్ దాటిపోతోవుంది సంధ్యా సమయపు నీరెండతో - చల్లటి సముద్రపవనము దీర్ఘప్రయాణబడలికనుపశమింప జేసి నరాలలో ఓ నహోత్సాహాన్ని ప్రవేశ పెట్టుతూండగా 'గమ్యస్థానంలో మెయిల్ దిగారు భాగ్యం, విమలా మాధవరావులు.

సామాను కూలినెత్తిన బెట్టి స్టేషన్ విడచి- జట్కాబండి మాట్లాడి దానిలో సామాను సర్దించి తామూ ఎక్కి అల్లుని ఇంటికి పోసాగారు. ఇల్లు దగ్గరవుతూన్న కొద్దీ ఏమి వినవలసి వస్తుందో ననే భావం ఇరువురి మనస్సుల్లోనూ ఉదయించింది. రైలులో ప్రయాణంలో మనస్సులు అంతగా చింతాకులితం కాకపోయినా ఒక్కొక గజం తను ప్రేమపాత్రురాలిని చూచే దూరం సమీపమౌతూంటే హృదయాల బరువు అధికమైంది. ఇరువురూ తలకొక విధమైన భావంతో కుమార్తెను గురించి ఆలోచిస్తున్నారు. తల్లి కుమార్తెకు ఏ జ్వరమో వచ్చి వుండవచ్చుననీ, తండ్రి తన బిడ్డశవాన్ని చూడవలసి వస్తుందేమోనని.—అయినా ఇంత వరకూ తనకల నిజమని నమ్మనూలేదు. ఆకలవిషయమై భార్యతో చెప్పనూలేదు. ఒక నిశ్చయానికి రాలేని భావాలతో ఇరువురూ అస్తవ్యస్తమైపోతూ - ఒకరి బాధను వెలిబెట్టితే మరొకరు మరింత కృంగిపోతారనే భావనతో ఎవరి వ్యాకులతను వారు లోలోననే అదుముకుంటూ వచ్చారు.

జట్కా ఇంటిముందు ఆగింది. ముగ్గురూ బండిదిగారు. బండివాడు ఒక్కొక్క సామాను ఇంటిలోకి జేర్చవేసే ప్రయత్నంలో వుండగా, ఇంటివైపు దృష్టిని మళ్ళించారు ముగ్గురూను.

తుఫాను పిదప సముద్రం పొందిన శాంతిలాంటి శాంతితో వుంది ఇల్లు. ఇదమిద్ధమనే నిర్ణయానికి వచ్చే అవకాశమైనా లేకుండానే - విమల అక్కయ్యగారింటికి జేరామనే ఆనందంకొద్దీ-"అక్కా! అక్కా!!" అంటూ లోనకు పరుగుపెట్టింది. కుమార్తెను అనుసరించింది భాగ్యం. ఆమెను అనుసరించాడు మాధవరావు. — విమల రెండుమూడుసార్లు నెల - నెల చొప్పున అక్కగారిదగ్గర వుండివచ్చింది. కనుక ఇల్లంతా ఆమెకు చిరపరిచయం. ఏమూల ఏగది వుందో - అక్కయ్య ఎక్కడెక్కడ వుంటుందో ఆస్థానాలన్నీ వెదకి-వెదకి నిరుత్సాహంతో అమ్మ దగ్గరువచ్చి-"అక్కయ్య ఎక్కడా కనిపించడంలేదే!" అంది తెలియని దుఃఖంతో గొంతుక పూడుకుపోతూండగాను.

చావడిలో అలానే నిలచిపోయారు వారు. వచ్చి పలకరించినవారైనా కనిపించక పోవడంతో మాధవరావు గుండె భగ్గుమంది. దూరానవున్న పడకగదినించి కిలకిల నవ్వు వినిపించింది. అంతలోనే తలుపులు తెఱచుకున్నయ్. ముగ్గురూ ఆరిపోయే ఆశలు ప్రకాశింపగా అటే చూచారు. అమాయకమైన చూపులతో -'అక్కయ్యా!' అని పిలిచింది విమల.

విమల పిలుపు చాలా ఉత్తేజంగా వెలువడ్డంతో ఆ తలుపు తీసిన వ్యక్తి తలఎత్తి చూచాడు. ఎదుట ముగ్గురూ తెల్లబోయారు. ఆ క్షణానికిముందు ఎంతో ఆనందంతో శయ్యాగారంలో కిలకిలలాడిన ఆ వ్యక్తి ముఖం అంతలో ఎంతో శోకదగ్ధమైపోయినట్లు నల్లబడిపోయింది. గదినుంచి బయటకువచ్చి తలుపులు మూసివేశాడు. అడుగులో అడుగు వేస్తూ- మహా విచారాన్ని అభినయిస్తూ - "వచ్చారా అత్తయ్యగారూ! రండి! మీకోసం ఎదురుచూచి - ఎదురుచూచి, టెలిగ్రామ్ ఆలస్యంగా అందివుంటుంది; అందుచేత రేపటికి వస్తారేమో అనుకున్నాను." అని పంచె కొంగుతో కన్నుల నీళ్లు ఒత్తుకుంటూ మాటలు రావడమే కష్టమైనట్లు మాట్లాడి - ప్రక్క గదిలోనికి.దారితీస్తూ - "లోనకువచ్చి కొంచెం విశ్రాంతి తీసుకోండి, మామయ్యా! ఇంతలో—"

మాధవరావుకు అల్లుని ముఖం చూస్తూంటే చెప్పలేనంత అసహ్యత కలుగుతూంది. అయినా దాన్ని లోలోపల అదిమి - భార్య ముఖం చూచాడు. ఆమెకూ అంతా అగమ్యంగావుంది. విమల చనువుగా బావగారి దగ్గరకుపోయి చేయిపట్టుకొని — లాలనగా దాన్ని ఊపుతో - "అక్కయ్య గదిలో వుందా బావా!" అని అడిగింది.

ఆమెకు జవాబు చెప్పడానికి బదులు వెక్కి వెక్కి దుఃఖించసాగాడు డాక్టర్ విశ్వనాథం. వాని దుఃఖంతో భాగ్యం తన కలవరపాటును అణచుకోలేక పోయింది. ఆవేదనా వేశాలతో - "ఏమైంది! నా ముద్దుల మంజూకు ఏమైంది విశ్వం! మాట్లాడవేం? ఏదీ! మాబిడ్డ ఏదీ!" అంది.

అంతలోనే ఆమె మనస్సులో మరో భావం మెదలింది. ఉద్వేగాన్ని విడచి చిరునవ్వుతో—"మంజూ నువ్వూ కలసి మా మనస్సుల్లో ఎంత ప్రేమ వుందో తెలుసుకొనేందుకు ఇలా నాటకం ఆడుతూన్నారా! కన్నకడుపుల తీపిని కొలిచే సాధనం ప్రపంచంలో వుంటుందా బాబూ!—" అని భర్తను చూచి— "చూచారా! మీ అమ్మాయి అల్లుని పన్నాగం. మనం సంవత్సరంనించీ వీళ్ళ ఆలనా పాలనా చూడ్డానికైనా రాలేదని - మనల్ని రప్పించేందుకు ఇలాంటి ఎత్తు ఎత్తారు. అలా తెల్లబోయి వెఱ్ఱివాళ్ళలా చూస్తారేం. పదండి! పడకగదిలోని నవ్వులు వినలేదా? మంజుల దాక్కునివుంది. మనం ఏమనుకుంటున్నామో వింటూవుంది కూడాను. నా తల్లి! తనలాంటి బంగారు తల్లిని ఏ కన్నతల్లి మర్చిపోతుంది. విమలా! పదవే! అక్కయ్య ఆ గదిలో దాక్కుని వుందే!......" అని అటు నడిచింది. తల్లి కన్నా ముందుగా విమల గంతులు వేస్తూ అటు పోయింది.

అత్తగారి మాటలకుసైతం జవాబు చెప్పకుండానే తలవంచుకొని నిలిచాడు విశ్వం. మాధవరావుకు భార్య వూహించిన దాని మీద ఎందుకనో విశ్వాసం కలుగక అల్లుని చూచాడు. —"ఏం విశ్వం! మంజుల లోన వుందా?" అడిగాడు. తడబడుతూ—"మీవంటి పెద్దలవద్ద ఇలాంటి హాస్యాలు చేస్తామా! అత్తయ్యగారు భ్రమపడ్డారు. వారు విన్న నవ్వులు పడకగదినించి వచ్చినవి కావండీ!"

# ★ నిరూపించలేని నిజం ★

"మరి!"

"ప్రక్క ఇంటిలో ఎవరో నవ్వుతుంటే మీరు విని వుండవచ్చు."

"అయితే—"

"మంజుల ఆకస్మికంగా నిన్న సాయంకాలమే మరణించింది."

"ఆఁ! ఆఁ!! మంజుల - మంజుల మరణించిందా?"

"మీకు టెలిగ్రామ్ ఇచ్చిన గంటకు -"

"సరిగ్గా అయిదు గంటలకు—"

కంపించాడు విశ్వం. "ఔను. అయిదు గంటలకు."

"ఆమె - ఆమె మరణించింది. విశ్వం! కాఫీలో విషం - విషం కలిపి త్రాగించడం వల్ల మరణం - ఘోరదుర్మరణం పొందింది. అంతేనా?"

"ఆఁ! ఆఁ!! కాదు. కాదు. పొఱబడుతున్నారు మీరు. విషం - విషం కాఫీలో కలిపి ఇచ్చేందుకు ఆమెకు—అంతటి సౌజన్యవతికి విరోధులు ఎవరు - ఎవరు వుంటారు. పొఱబడుతున్నారు మీరు."

"పొఱబడుతూన్నాను నేను! నీలాంటి గోముఖవ్యాఘ్రానికి ఆమెను కట్టబెట్టినప్పుడే గొప్ప పొరబాటుపడ్డాను విశ్వం! ఆమె సౌజన్యవతి కావడంమూలంగానే నీ ప్రవర్తన హద్దులు మీరిపోయింది. పైగా విరోధు లెవరంటావు. ఎవరో నీ మనస్సుకు తెలియదా? ఏదీ! ఆ క్రైస్తవ యువతి ఎక్కడ? పిలు! ఇంతవరకూ అవిచ్ఛిన్నంగా జరిగిన మీ ఇద్దరి జీవిత చరిత్రలకు ఇక తగిన—" ఉద్రేకంతో పగిలిపోయే గుండెను అదుముకుంటూ—పడకగదివైపు నడుస్తూ—

"అక్కడ - ఆ గదిలో తన కాముకత్వానికి ఛాయామాత్రంగానైనా అధికారంతో అడ్డుగావున్న ఒక అమాయకురాలి అడ్డాన్ని తొలగించుకున్నామనే ఆనందంతో కదూ మీరు కిలకిలాడింది. మీ ఈ విష ప్రయోగం ఎవ్వరికీ తెలియదనేకదూ మీ ధైర్యం!—ఇక - ఇక ఆ ఆశలు వదలుకోండి. ఇన్నాళ్ళు మిమ్మల్ని—మీ దుశ్చేష్టల్ని తెలియక వూరుకున్నాననుకొని భ్రమపడి వుండవచ్చు. అది నిజం కాదు విశ్వం! అన్నీ తెలుసు. అయినా ఎందుకు ఉపేక్షించానో తెలుసా. మంజుల—మంజుల కోర్కె మూలంగానే. నీ ధర్మపత్నిగా - నీ శ్రేయోభిలాషిగా నీకు తెలియకుండా ఆమె ఎంత త్యాగం చేసిందో - పెద్దగా చదివిన మూర్ఖుడవు నీకేం తెలుస్తుంది? ఆమె కాలిగోటికి సమమవుతుందా ఇప్పుడు నీవు వ్యామోహంతో కొలుస్తున్న ఆడది........." కొంచెం ఆగి కొయ్యలా నిలచిన అల్లునిచూచి - "అలా నిలచిపోయావేం? రా! తప్పించుకుని పారిపోదామనుకుంటూన్నావా?" చరచర వెనుతిరిగివచ్చి వాని చేయి పట్టుకున్నాడు మాధవరావు. తనవెంట లాక్కుపోతూ - "ఇక పారిపోలేవ్. నీ చేతల పాపం పండిపోయింది. ఇందునించి నీకు నిష్కృతి లేదు. నన్ను ఈస్థితిలో వారించే ఒకానొక దివ్యమూర్తి - నాబిడ్డ లేదు. కనుక నిన్ను రక్షించేది - "

అప్పటికి తన్ను తాను సంభాళించుకొన్నాడు విశ్వనాథం. బలంగా నిలబడి చేయి విడిపించుకొనే ప్రయత్నం చేస్తూ - "పెద్దవారూ, గౌరవనీయులూ అని ఇంతసేపు వూరుకున్నాను. కూతురిమీద గల ప్రేమతో మీ మతి చలించిపోయింది. కొంచెం విశ్రాంతి తీసుకోండి" అన్నాడు.

కన్నబిడ్డ మరణవార్తవల్ల కాలిపోతూంది మాధవరావుగుండె. విశ్వం నోటినించి వెలువడ్డ ఈ మాటలు ఆమంటలో నేయిపోసినట్లయ్యింది. ఒక్క గుంజుతో ముందుకు తూలిపడేట్టులాగి - "ఏమన్నావ్. మతి చలించిందా? ఇంతవరకూ గౌరవనీయుణ్ణని వూరుకున్నావా? ఆ గౌరవంమూలానే ఇంతకాలం నేనూ వుపేక్షించాను. మరణించిన బిడ్డశవాన్ని నీలాంటి పాపిష్ఠులను శిక్షింపజేసేందుకు కోయించి పరీక్షింప జేయించకూడదనుకున్నాను. కాని - కాని - న్యాయకోసం, మరణించిన నా మంజుల ఆత్మకు శాంతిలేకపోయినా - న్యాయంకోసం నా మమకారాన్ని చంపుకొని - మీ ద్రోహాన్ని బుజువు పరచేందుకు కోసేందుకు ఒప్పుకుంటాను. అప్పుడు - అప్పుడు తెలుస్తుంది మతి చలించడమో - " మాటను మింగివేసి క్రిందపడ్డ విశ్వాన్ని లేవదీసి నిలిపాడు. తిరిగి చేయిపట్టుకొని గదిలోనకు ఈడ్చుకుంటూ పోయాడు.

విమలా - భాగ్యవతులు ఆనందంతో గదిలోకిపోయి గదిఅంతా కలయ వెదికారు. కాని గదిలో ఎవరూ కనిపించలేదు. వెనుక గుమ్మంగడ తీసి దగ్గరకు చేరవేసి వుంది. తమను ఇంకా కొంచెంసేపు ఆడించడానికి ఆమార్గాన వెనుకభాగానికిపోయి వుంటుందేమోననుకొని వారూ ఆమార్గాన దొడ్లోకిపోయి వెతికారు. డాబామీదకు ఎక్కి కూర్చుండేమోనని డాబా ఎక్కారు. అప్పటికి కనుచీకటిపడింది. ఆశ నిరాశ కాగా నీరసంగా మెట్లుదిగి గదిలోనకువచ్చి గోడనున్న స్విచ్ నొక్కి దీపం వెలిగించి—నిలువలేక అక్కడనేవున్న మంచంమీద కూలబడిపోయారు.

అంతకు కొంత ముందుగానే ఆ మంచంమీద ఒక స్త్రీ పండుకున్నట్టుగా తలవైపు గులాబీ మల్లెరేకులు నలిగిపడివున్నయ్. మనోరంజితం ఆదుప్పటికి అంటుకుని మత్తువాసనతో ముక్కుపుటాలు మూతలు పడినట్టయింది! విమల ఆరేకులను పోగుచేసి ఎడమచేతిలో పోసుకుంది. తల్లిని చూస్తూ—

"అమ్మా! అక్కయ్య తలలోని పువ్వులివిగోనే!" అని వాటిని చూపింది. అదే సమయానికి మాధవరావు విశ్వనాథాన్ని లోనకు ఈడ్చుకుంటూవచ్చాడు. అది చూచి తల్లీ కూతుళ్ళిద్దరూ తెల్లబోయి లేచి నిలిచారు. విమలచేతిలోని పూలరేకులు జలజల నేలరాలాయి.

ఉద్రిక్తస్వరంతో— "ఏదీ! చూపు! ఎక్కడ నామంజుల! నీ ప్రియురాలిని వెనుకదారిని పంపించి వేశావా? నా బిడ్డశవాన్ని చూస్తూ దానితో కలసి నవ్వుతున్నావా? ఎక్కడ పెట్టావ్ నా బిడ్డశవాన్ని చూపవేం?"

బిడ్డశవం అనేమాట వినడమే కూలిపోయింది భాగ్యం. గుండెలు బాదుకుంటూ ఏడ్వసాగింది తల్లి ఏడ్పులో విమలకూడా గొంతుకలిపింది. ఆ ఇరువురి ఏడ్పులతోనూ ఇరుగుపొరుగువార్తా మంజుల తల్లిదండ్రులు వచ్చినట్టు గ్రహించి పరామర్శగా లోనకు వచ్చారు. వచ్చిన ప్రతివారూ మాధవరావు ఉగ్రరూపాన్ని చూచి దకితులైపోయారు. ఏడ్చేవారు ఒక్కరే వుంటే అది ఒక స్థాయిలో కొంతసేపుండి వుపశమిస్తుంది. కాని ఇరుగుపొరుగు అమ్మలక్కలు దగ్గర జేరి సానుతాప సూచకంగా మాట్లాడ్డం ప్రారంభిస్తే అది తార స్థాయిని జేరి వివిధ గమనాలతో వైచిత్రులతో ఎంతసేపుకీ ముగింపుకిరాదు. అలానే సంభవించింది ఇప్పుడూను. వచ్చిన ప్రతివారూ మంజుల సుగుణాలను మెచ్చుకోవడం, ఈ ఆకస్మిక మరణానికి ఆశ్చర్యపోవడమూను.

భార్యాబిడ్డల రోదన గుండెల్ని తరుక్కుపోతూండగా కన్నుల నిప్పులగురిపిస్తూన్నాడు మాధవరావు. అవనతవదనుడై నిలిచాడు విశ్వం. క్షణం గడిస్తే ఏంజరుగుతుందో ఊహించడమే కష్టంగా వున్న సందిగ్ధసమయంలో వేణుగోపాలరావు అందరిలానే వారిని చూచేందుకు వచ్చాడు. మాధవరావుకి వానిని చూడ్డమే దుఃఖం కట్టలు తెంచుకొని ప్రవహించింది. ఉ[illegible] పెనుదుఃఖంగా పరివర్తనమందగా - కన్నీళ్ళతో - గాద్గదికంగా - "వచ్చావా వేణూ. ఆఖరుకు మంజులని పీని పొట్టనబెట్టాను!

బస్సులో ఒక పెద్ద మనిషి బిచ్చగాళ్ళను గూర్చి అనర్గళంగా ఉపన్యసిస్తూ, ఎన్ని రకాల బిచ్చగాళ్లున్నారో, తిండికోసం ఎన్ని దొంగవేషాలు వేస్తారో వివరించి వాళ్లను నిర్దాక్షిణ్యంగా తరిమి వెయ్యాల్సిన అవసరముందని చెప్పాడు. చివరికి నిట్టూర్చి "హు. ఏంచేస్తాం. కలియుగం మండిపోతోంది," అన్నాడు.

అంతా వింటున్న ఒక యువకుడు "కలియుగం కాదు. ఆకలియుగం అనండి," అని సవరణ పతిపాదించాడు.

నువ్వు ఉత్తరాల్లో వ్రాసినప్పుడైనా మంజులను తీసుకుపోయాను కాను. మణిలాంటి పిలను మట్టిపాలు జేశాను వేణూ!" అన్నాడు.

వేణుగోపాలరావు మాధవరావు బంధువు. పైగా ప్రాణస్నేహితుడూను. మంజుల కష్టసుఖాలగురించి మాధవరావుకు అప్పుడప్పుడూ జాబులమూలంగా తెలియజేస్తూవుండేవాడు. చాలా వుత్తముడే అసాలి. లోకం రీతి నీతులను గ్రహించి కొంచెం జాగ్రతగా సంచరించే స్వభావం. అక్కడకు పోగైన అమ్మలక్కలముందు మాట్లాడటం అంత మంచిపనిగాదనుకుని - వారి దగ్గరకు పోయి మెల్లగా - "పెద్దవారు మీరే ఇలా కన్నీళ్లు పెట్టుకుంటే ఎట్లా? ఇలా రండి! మీరూ ఇక్కడవుంటే అక్కయ్య మరింత ఏడుస్తుంది. ఆ ప్రక్కగదిలోనికి పోయి మాట్లాడుకుందాం. పదవోయ్ విశ్వం! జరిగిపోయిన దానికి ఎవరేంచేస్తారు. పద." అని చెరో చేత్తో ప్రక్కనే వున్న గదిలోనకు లాక్కుపోయాడు.

గదిలోకి చేరినతరువాత తలుపులు దగ్గరకు చేరవేసి స్విచ్ నొక్కి దీపం వెలిగిస్తో - "నేను మీరు వస్తారనే వుద్దేశ్యంతో స్టేషనుకి బయలుదేరాను. మధ్యలో మావాడు ఒకడు తగిలి సమయానికి స్టేషన్‌కి చేరకుండా చేశాడు. బండి ఆలస్యంగా వస్తూంటుందని స్టేషన్‌కే పోయి తిరిగి ఇక్కడకు వచ్చాను. సరే! - అయిపోయినదాన్ని గురించి ఆలోచిస్తే లాభంలేదు. జరగవలసిన

దానిగురించి-" అంటూవుండగానే మాధవరావు అందుకుని - "ఆఁ! జరుగవలసిన దానిగురించే మనం ఆలోచించాలి. తక్షణం నీవు పోయి ఒక టాక్సీని మాట్లాడుకురా." అన్నాడు.

ఆ మాటలకు ఇద్దరూ తృళ్ళిపడ్డారు. వేణుకు ఏమీ అర్థంకాక - "అదేమిటే అప్పుడే వెళ్ళిపోయేందుకు ఎలా వీలు?"

"వెళ్ళిపోయేందుకా! అప్పుడే వెళ్ళిపోతానా? వెళ్లేందుకుకాదు వేణూ! వీడినీ వీడి ప్రియురాలినీ తగినవిధంగా దండింపచేసేందుకు - నా మంజూ శవాన్ని హాస్పటల్‌కు తీసుకుపోవాలి. పరీక్ష చేయించాలి.- మంజూ - మామంజూ నిన్న సాయంత్రం ఏ సమయానికి ప్రాణాలు విడిచిందో అదే సమయానికి నాకు కనిపించి—

"నాన్నా! నేను చచ్చిపోతున్నాను నాన్నా!-విషం-విషంపెట్టారు నాన్నా! నా - నాకు కాఫీలో విషం - విషం కలిపి- ఇచ్చారు నాన్నా! నా-నా-న్నా! పోతున్నాను. పో-పో-తు-న్నాను నాన్నా!"

అని చెప్పింది వేణూ! అది- అది భ్రమ అనుకున్నాను. కలను నమ్మడం మూర్ఖలక్షణమనుకుంటే - మరి - మరి ఈ జరిగినదేమిటి? ఇదీ అసత్యమే అనుకోవాలా! ఏమైనాసరే నా మంజుల అంతిమవాక్యాలు నాకు నమ్మకాలు. మూర్ఖుణ్ణే అనుకోవచ్చు నువ్వు. కాని నేను పరీక్ష చేయించకుండా దహనకార్యం నెరవేర్చనివ్వను. పిలు! త్వరగా టాక్సీని పిలు!" అన్నాడు తిరిగి ఉద్విగ్నుడై మాధవరావు.

విశ్వం పెదాలమధ్య మెరుపులా ఓ హాసరేఖ తోచి అదృశ్యమయింది. వేణు అప్రతిభుడై కొంచెంసేపు అలే చూస్తూ నిలచిపోయాడు. సరళంగా ధారావాహినిగా వెలువడే వాని మాటలు తత్తరపాటును తెలిపాయి. - "కల! కలలో మంజుల కనిపించి చెప్పిందా?"

"ఔను వేణూ!"

"ఒకవేళ కలవచ్చి వుండవచ్చు. కాని అదే నిజమని నిరూపించడమెలా?"

"హాస్పటల్‌లో పరీక్ష చేయిస్తే నిజం తెలియదా? ఎంత తెలివితక్కువ ప్రశ్న వేస్తూన్నావు వేణూ!"

"మీరన్నది నిజమే. కాని పరీక్ష చేయించడానికి ఏముంది?"

"మంజుల శరీరమే."

అది—అది మీరు ఈరోజు వస్తారనే భావంతో మధ్యాహ్నమే దహనం చేయబడింది."

దెబ్బతిన్న త్రాచులా బుసకొట్టాడు మాధవరావు. లేడిపై దూకిన వ్యాఘ్రంలా విశ్వంమీదకు ఉరికి [illegible]

చీకటిలో
విశ్వ మార్గదర్శి




Hotel TAJ

తాజ్ హొటల్
గాంధీనగర్, బెంగుళూరు సిటీలో
బసచెయ్యండి.

నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది. మేహము,నికొక్క,నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 8-4-0 పోస్టేజి 15 అ.

సి. వి. ఎ. & కంపెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి- నెల్లూరు జిల్లా.

కుష్ఠ ★ బొల్లి

వగైరా మేహపుచ్చులు, సెగ, పక్షవాయు వ్యాధులకు, గ్యారంటీ చికిత్స, కొటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భావనారాశ్రమము" గోపాలపురం. (తూర్పుగోదావరి)

నపుంసక తైలం

అంగవరములు బలహీనతచెంది చిన్నదైన తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమును అనుభవించుటకు 48ఏండ్లుప్రఖ్యాతి చెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ 10/-లు. వి. పి. రూ 1-4-0

కావలసినవారు రు. 1/4 ముందుగా పంపేది.

డా॥ రత్నం సన్సు మెడికల్ హాల్,

మలకపేటబిల్డింగ్సు, హైద్రాబాదు-(దక్కన్)

# ★ నిరూపించలేని నిజం ★

—"దహనం - దహనం చేయించావా? తల్లీ దండ్రీ బిడ్డను కడసారి చూచుకో నే అవకాశమైనా లేకుండా దహనం చేయించావా? వేణూ! ఇప్పటికైనా నిజం గుర్తించావా? వీడే నా మంజూకు విషం పెట్టి ప్రాణం తీయకుంటే ఇంత ఆత్రంగా దహనం చేయించవలసిన అవసరమేముంటుందో ఇప్పటికైనా తెలిసికోగలిగావా? ఏం; మాట్లాడవేం వేణూ!—ఇదేనా మీ వూరు వారి సుజనత్వం. ఒక్కరు - ఏ ఒక్కరూ నా మంజుల శరీరాన్ని దగ్ధం చేయకుండేందుకు ఈ ద్రోహిని - నరహంతకుని వారింపలేకపోయారా? బిడ్డల కన్న కడుపులు కావా ఈవూరువారివి.—చూడు! ఈ ముఖం చూడు! వీడిలోని ఈ ధైర్యం చూడు. తన నేరాన్ని బుజూపరిచే మంజుల శవం బూడిద అయిపోయిందనీ - తన ఘాతుకత లోకం దృష్టికి రాకుండానే మాసిపోయిందనీ కదూ వీడి ధైర్యం. కానీ - కానీ ప్రభుత్వమేమైంది? నా మంజులకు - మాకూ జరిగిన ఈ ఘోరాన్యాయానికి అది - ఆ న్యాయస్థానం ఏం చెబుతుందో అడుగుతాను. అడుగుతాను వేణూ!" - అంటూనే వున్నాడు. వాని చేతిలో విశ్వం గొంతు బిగిసి విలవిలలాడుతూనే వున్నాడు. వేణు పరిస్థితుల వక్రత్వాన్ని గుర్తించి తక్షణం ఇద్దరనూ బలవంతంగా విడదీశాడు. పులి నోటినించి తప్పించుకున్న లేడిలా రెండు అంగలు దూరంగా వేశాడు విశ్వం మెడ నరాలను సవరదీసుకుంటూ - లేని ధైర్యాన్ని తెచ్చుకుంటూ—"వేణుగారూ! ఇంతవరకూ పెద్దమనుష్యులు, కుమార్తె మరణంతో దుఃఖితులు అనుకుంటూ ఏం చేసినా - ఏమన్నా సహించాను. ఇక క్షణం వూరుకుంటే నా ప్రాణానికీ, గౌరవానికీ భంగం కలిగేలా వుంది. ఈ క్షణం పోలీసులకు రిపోర్టు చేస్తాను. వారే తగిన బుద్ధి చెప్పుతారు" అంటూ బయటకు పోబోయాడు.

"ఆగు! బుద్ధి వారు చెప్పేముందు నీకు తగినబుద్ధి నేనే చెప్పదలిచాను. ఆగు!" అంటూ వానిపై దూకబోయాడు మాధవరావు. నిజంగా వేణుగోపాలరావే అడ్డు పడకుంటే గుమ్మడికాయను నేలకు కొట్టినట్టు కొట్టివేసేవాడే విశ్వాన్ని.

"మనం మా ఇంటికి పోదాం పదండీ! ఇక్కడవుంటే ఈ ఉద్రేకంలో చెయరాని ఘోరాన్ని మీరె చేసేలావున్నారు. జరిగింది జరిగిపోయింది. మీకు మనస్సులో ఒక అను
మానం విశ్వసించోయింది. అయితే

అది 'నిజమా - అబద్ధమా' అని తేల్చుకునే సాధనాలు మనకు లేకుండా మట్టిలో కలసిపోయాయి. ఇక మనం ఉచితానుచితాలు ఆలోచించి సౌమ్యంగా మనదారి మనం పోవడమే ఉత్తమమార్గం."

"అంటే - ఒకమహాపాపిని - ద్రోహిని - నరహంతకుని తగినరీతి శిక్ష అనుభవింపజేయకుండా - "

"శిక్ష! నేరస్థునికి శిక్ష విధింపబడడం ప్రతిసారవుడూ హర్షింపదగిందే! అయితే ఆశిక్ష మనవల్లకాదు బావగారూ! న్యాయస్థానంవల్ల విధింపబడాలి."

"అందుకోసమే నేనూ ప్రయత్నించదలచింది."

"కాని ముందే చెప్పానుకదూ! అందుకు తగినసాధన మట్టిలో కలిసిపోయింది. ఇక—"

"మంజులశరీరం దగ్ధం కావచ్చు. బూడిదగా మారవచ్చు. న్యాయం - న్యాయం కావాలివేణూ! ఆమెఆత్మ నా కలలో కనిపించి చెప్పింది. విషం - విషంపెట్టిచంపారని చెప్పింది వేణూ!"

"అయితే ఏంలాభం? 'లా' కు కావలసింది ప్రత్యక్షసాక్ష్యం. మీరు మీకలలోని ఘటనను కోర్టుముందు చూపగలరా? అలాంటప్పుడు ఎందుకు అపహాస్యం పాలుగావడం. పదండి పోదాం." అని చేయి పట్టుకుని నడిపిస్తూ తీసుకొని పోసాగాడు.

"'లా'! - 'లా' కు కావలసింది ప్రత్యక్షసాక్ష్యం. మానవులు తమ విజ్ఞానం తెలివి తేటలతో సాక్ష్యాన్ని మాపుజేయగలిగితే ఎటి నేరానికీ శిక్ష లేదన్నమాట! 'లా'! ఆ 'లా' వారి నేమీ చేయలేదన్నమాట. వేణూ! నువ్వు దూరదృష్టితో నే చెప్పావు. కోపంలో యుక్తాయుక్తాలను ఆలోచించలేకపోతూన్నాను. ఈ ద్రోహి - వీడికి నా బిడ్డమూలంగా ఏం అపకారం జరుగుతూందని విషంపెట్టి చంపాడు? అడ్డు వీడికీ వీడి ప్రియురాలి కాముకత్వానికీ - అగ్నిసాక్షిగా అర్ధాంగి స్థానాన్ని పొందిన ఆ ఒకే ఒక అధికారం మూలంగా - సౌశీల్యవతి మంజుల అడ్డునిలుస్తుందనే అపోహతో తొలగించుకునేందుకా ఇట్టి హీనాతి హీనమైన విధానాన్ని అనుసరించడం? ఇట్టి పాపులకు ఈ లోకంలో తగిన శిక్ష - శిక్ష అనేదే లేదా వేణూ!" - నీరవుడై కన్నీటితో అడుగులో అడుగువేస్తూ అడిగాడు అతడు.

"నిజం మనకు తెలియనప్పుడు 'శిక్ష'ను గురించి ఆలోచించడం సవ్యంకాదు. విషప్రయోగంతో మంజుల మరణించిందని
మనం అంటే లోకం నమ్మదు. న్యాయం

కార్యకర్త: అబ్బ...ఎంత పని, ఎంతపని, చావటానికైనా తీరిక లేదంటే నమ్మండి!

అతను: పాపం! అలాగా! అయితే ఒక పని చేస్తాను. మీరు కాఫీ త్రాగేది ఎప్పుడో చెప్పండి. కొంచం విషం కలిపిస్తాను.

—కాజ వెంకట శ్రీనివాసరావు,
విజయవాడ.

నమ్మదు. అందుకు ఆధారాలు చూపమంటుంది. మీరు కలలో నా కుమార్తె చెప్పిందంటే ఈ ఇరవయ్యో శతాబ్దిలో విశ్వసించేది ఎవరు? నీటిమీది వ్రాలు కెంత విలువవుంటుందో - మీ కలలోని మరణ వాఙ్మూలానికీ అంతే విలువవుంటుంది. ఇలాంటి సమయంలో మనం అనుకోవలసింది ఒకటే. మంజులను విషం ఇచ్చివీళ్ళు చంపివుంటే న్యాయం దృష్టినించి - ప్రభుత్వ దృష్టినించి తప్పించుకున్నా, ఆ భగవంతుని దృష్టినించి తప్పించుకోలేరు. కనక జగదాధారుడైన జగదీశ్వరుడే వీరికి తగిన శిక్ష విధించగలడు ఇక మీరు శాంతించండి. మా ఇంటికిపోదాం పదండి. అన్నాడు వేణు

కుమార్తెను తలచుకుని తలచుకుని ఏడ్చి ఏడ్చి స్మారకం తప్పి పడివుంది భాగ్యం. కళ్ళువుబ్బి - కన్నీటి చారలతో ముఖమంతా కళావిహీనంకాగా వెక్కి - వెక్కిలంగాతో కళ్ళను ఒత్తుకుంటూంది విమల. అంతకుముందుగానే అక్కడకు వచ్చిన వేణుగోపాలరావు భార్య రమణమ్మ - ప్రేమతో విమలను ఓదారుస్తూ - భాగ్యవతికి విసురుతూ కూర్చుంది.

భార్యతో వారిద్దరినీ బండిమీద తమ ఇంటికి తీసుకురావలసిందిగా చెప్పి - మాధవరావుకు ఊతంగా తాను నిలచి బయటకు నడిచాడు వేణు. వారందరూ ఇంటిని విడచిపోయేవరకూ చావడిలో నిలచి చూస్తూ - అత్తగారెక్కిన బండి దృష్టి దూరమయ్యాక తలుపులు వేసుకుంటూ వికృతహాసం చేశాడు విశ్వం. వెనుకనించి కిలకిల నవ్వులతో లేడిలా ఎగురుకుంటూ వచ్చి - బాహుబంధంలో వాని చిక్కించుకుని - "అన్నీ సవ్యంగానే జరిగిపోయినయ్! ఇక భయంలేదు విశ్వం!" అంటూ అధరాన్ని అందించింది ఏసుదాని.
'ఆమెను' అన్నాడు విశ్వం. ★